క్లుప్తంగా

ఇంటింటికీ వైద్యసేవలందేలా చర్యలు



మాట్లాడుతున్న జయలలిత

ఖానాపూర్: గ్రామీణప్రాంతాల్లో ఇంటింటికీ వైద్యసేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెల్త్ ఎడ్యుకేటర్ జయలలిత అన్నారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాలతో శనివారం అనీమియా సే ముక్త్ నిర్మల్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మస్కాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి మహిళ 11.5 గ్రాముల హిమోగ్లోబిన్ కలిగి ఉండాలన్నారు. ఐరన్ ఎక్కువగా లభించే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మొదటి కాన్పులో నార్మల్ డెలివరీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిబ్బంది యోత్స్నా, రజిత, మనీషా, సోని, తదితరులు ఉన్నారు.

కిక్ బాక్సింగ్‌లో సత్తాచాటిన విద్యార్థినికి సన్మానం



సాహిత్యను సన్మానిస్తున్న పోతుల శంకర్, తదితరులు

లోకేశ్వరం: మండలంలోని నగర్ గ్రామానికి చెందిన సాహిత్య ఇటీవల రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చింది. నాయక్‌పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ శనివారం సాహిత్యను సన్మానించారు. పుస్పూర్ సర్పంచ్ సంగెం నర్సయ్య, నాయకపోడ్ సంఘం నాయకులు సునీల్, కొమ్ము రవికుమార్ తదితరులు ఉన్నారు.

సమ్మర్ క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న దాత

ఖానాపూర్: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ జితేందర్ కోరారు. మండలంలోని బీర్నంది ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరానికి హాజరైన 30 మంది విద్యార్థులకు శనివారం అల్పాహారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు ప్రసాద్, ఎస్‌ఎంసీ చైర్మన్లు భూమేశ్వర్, శేఖర్, శిక్షకుడు మనోహర్, మండల ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మోహన్‌రావ్ పటేల్

తానూరు: మండలంలోని బెంబర గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై బీజేపీ నాయకుడు మోహన్‌రావ్ పటేల్ శనివారం ప్రచారం నిర్వహించారు. పల్లె పల్లెకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తోందన్నారు. పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, చక్రధర్ పటేల్, రమేశ్ పటేల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కడెం: మండలంలోని పాండ్వపూర్‌లో నూతనంగా నిర్మించిన పంచముఖ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శనివారం హోమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. బీఆర్ఎస్ నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ మల్లవ్వ, ఉప సర్పంచ్ లచ్చన్న, మాజీ ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యవర్గం ఎన్నిక

నిర్మల్‌ఖిల్లా: ఆమ్‌ఆద్మీ పార్టీ పట్టణ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. పట్టణ కోఆర్డినేటర్‌గా దేవరశెట్టి రవీందర్, జనరల్ సెక్రెటరీగా పట్నం సాయికుమార్, కోఆర్డినేటర్‌గా తబ్రేజ్, సెక్రటరీగా అల్తాఫ్ రానా, ఆర్గనైజేషన్ సెక్రటరీగా షైక్ యాకీన్ ఎన్నికైనట్లు జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ తెలిపారు. ఎన్నికైనవారికి నియామక పత్రాలు అందజేశారు.

లుక్స్.. అదుర్స్



- వేసవిలో కళ్లకు కూలింగ్ గ్లాసెస్‌తో రక్షణ
- పెరుగుతున్న వీటి వాడకం
- వివిధ మోడళ్లలో లభ్యం
- కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న పిల్లలు, పెద్దలు



సండే స్పెషల్

నిర్మల్‌ఖిల్లా: వేసవిలో కళ్ల రక్షణకు కూలింగ్ గ్లాసెస్ వాడకం పెరుగుతోంది. మండుటెండల్లో బయటకు వెళ్తున్నారంటే పిల్లలు, పెద్దలు సన్‌గ్లాసెస్ వాడే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. వేడిగాలుల నుంచి ఇవి రక్షణ కల్పించడంతోపాటు చూడటానికి స్టైలిష్‌గా కనిపిస్తోంది. జిల్లాకేంద్రంలోని వివిధ దుకాణాలు, ఆప్టికల్స్ షాపుల్లో పలు రకాలు, మోడళ్లలో సన్‌గ్లాసెస్ లభ్యమవుతున్నాయి. రూ.500 నుంచి 2000 వరకు ధరలు అందుబాటులో ఉన్నాయి. రెబాన్, రీబాక్, లెన్స్‌కార్ట్ బ్రాండ్ల ధరలు రూ.2500 నుంచి 2999 వరకు లభ్యలమవుతున్నాయి. వీటిని కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు. వారి కోసం చలువ కళ్లద్దాలు, ఇతరావి అందుబాటులో ఉంచుతున్నట్లు ఆప్టికల్ షాపుల యజమానులు చెబుతున్నారు.

ఎలా పనిచేస్తాయి?

కూలింగ్ గ్లాస్‌లో ఉన్న పోలరైజ్‌డ్ గ్లాస్ భౌతికశాస్త్రంలోని ధృవణం అనే ప్రక్రియపై ఆధారపడి పని చేస్తుంది. ఈ పోలరైజ్ గ్లాసెస్ వాతావరణంలోని కాంతిని 50 నుంచి 70 శాతం వరకు నిరోధిస్తుంది. తద్వారా కళ్లను కాంతి నుంచి చల్లబరుస్తుంది.





పదేళ్లుగా వాడుతున్నా..



ఉద్యోగ రీత్యా ఎండల్లో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. గడిచిన పదేళ్లుగా ప్రతి వేసవిలో బ్రాండెడ్ కంపెనీకి చెందిన సన్ గ్లాసులు వాడుతున్నా. కళ్ల మంటలు, ఎరుపెక్కడం సమస్యలు లేవు. వేడిగాలులు, ఇసుక రేణువుల నుంచి గాగుల్స్ రక్షణనిస్తాయి.

– వి చంద్రశేఖర్ వినియోగదారుడు, నిర్మల్

సన్‌గ్లాసెస్‌తో రక్షణ



నేను ఫొటోగ్రాఫర్‌గా అవుట్‌డోర్‌లో ఉంటా. పెళ్లిళ్లు, ఈవెంట్లు, ఫంక్షన్లు, ఒక్కోసారి ఎండలో తిరగాల్సి ఉంటుంది. ఎండకు సన్ గ్లాసెస్‌ను ఉపయోగిస్తాను.

రామ్ శ్రీనివాస్, ఫొటోగ్రాఫర్, నిర్మల్

డిమాండ్ ఉంది



వేసవిలో కొనుగోలు దారులు సన్ గ్లాసెస్ గాగుల్స్ కొనుగోలు చేస్తున్నారు. వీటికే ఎక్కువగా డిమాండ్ ఉంది. అన్ని రకాల బ్రాండ్లతో కూడిన చలువ కళ్లద్దాలను షాపులో అందుబాటులో ఉంచుతున్నాం.

డి. కార్తీక్, ఆప్టికల్ షాప్ యజమాని, నిర్మల్

సన్‌గ్లాసెస్ తప్పనిసరి



ఎండలో బయటకు వెళ్తే కంటికి సన్‌గ్లాసెస్ ఉపయోగించాలి. లేకపోతే మండుటెండలకు కళ్లు ఎర్రబడుతాయి. నాణ్యమైన కూలింగ్ గ్లాసులు వాడాలి.

– డాక్టర్ దీప్తి, నేత్ర వైద్య నిపుణులు, నిర్మల్

పంచాయతీ కార్యదర్శికి కొవ్వొత్తులతో నివాళి



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

ఖానాపూర్: ఉద్యోగం పోతుందనే బెంగతో ఆత్మహత్య చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోనికి ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఉద్యోగులకు భద్రత కరువై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుని ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మెన రాజ్‌కుమార్, జగన్‌మోహన్, బన్సిలాల్, దయానంద్, కడార్ల గంగనర్సయ్య, నిమ్మల రమేశ్, తోట సత్యం, హారతి, నయీం, రాసమల్ల అశోక్, వెంకటరమణగౌడ్, ములుగూరి నవీన్, దాసరి శ్రీనివాస్, శంకర్, అప్సర్, సమీ, ఎర్ర రవి, నర్సయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



భైంసారూరల్: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

భైంసారూరల్: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మాపూర్, వానల్‌పాడ్ గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతరం వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చాకెటి లస్మన్నను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, నాయకులు అనంతుల సంతోశ్, సొలంకి భీంరావు, గణేశ్, రాంకుమార్, శ్రీనివాస్, గోపి, ధర్మాగౌడ్, రమేశ్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఉడుంపూర్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కడెం: మండలంలోని ఉడుంపూర్, ధర్మాజీపేట్, కొత్తమద్దిపడగ, పెద్దూర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ రామడుగు శైలజ శనివారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచులు లక్ష్మి, రాజమణి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ రఫీక్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినిని వేధిస్తున్న యువకుడిపై చర్య తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న బీజేపీ, వివిధ సంఘాల నాయకులు

నిర్మల్: జిల్లా కేంద్రంలో కాలేజీ విద్యార్థినిని వేధిస్తున్న ఓ సామాజిక వర్గానికి చెందిన యువకుడిపై చర్య తీసుకోవాలని బీజేపీ, వివిధ సంఘాల నాయకులు ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. చదువుకుంటున్న యువతిని ఇబ్బంది పెడుతున్న యువకుడిని శిక్షించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులు కేరళ స్టోరీ వంటి చిత్రాన్ని చూడాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మెరాజు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసినవారిలో బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, హిందూవాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, హిందూవాహిని విభాగ్ ప్రముఖ్ మందుల వికేశ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల కార్తీక్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజీ శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, ఒడ్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



భైంసాటౌన్: మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు



కడెం: సంబరాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

భైంసాటౌన్: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై పార్టీ నాయకులు శనివారం సంబురాలు జరుపుకున్నారు. భైంసాలో పార్టీ నాయకుడు సిందే ఆనంద్‌రావు పటేల్ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పార్టీ నాయకులు అంజాద్‌షేక్, తదితరులున్నారు.

కడెం: మండల కేంద్రంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి పెట్టారు. పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని, పార్టీ నియోజవర్గ నాయకుడు సతీశ్ రెడ్డి, నాయకులు రఫీక్, వాజీద్‌ఖాన్, సత్యం, రహీం ,భూషణం, బబ్లూ, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో నాయకులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఆలూరి ప్రశాంత్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ అంజాద్, మండల ఉపాధ్యక్షుడు దిలీప్, నాయకులు సద్దాం, సాయినాథ్, అబ్బు, సాయి, హైమ్మద్, సంపత్, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేశ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు తినిపించి సంబురాలు చేసుకున్నారు. నాయకులు యూసుఫ్‌ఖాన్, షబ్బీర్‌పాషా, గంగనర్సయ్య, తోట సత్యం, మడిగెల గంగాధర్, జంగిలి శంకర్, జహీర్ హైమద్, సలీంఖాన్, ముషీర్, ఆసిఫ్, శ్రీనివాస్, రమేశ్, అజీం, సచిన్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

సమస్యల సంత

- రోడ్డుపై కూరగాయల విక్రయాలు
- రాకపోకలకు ఇబ్బంది
- వాహనదారుల ఇక్కట్లు



సంత పక్కనే వాహనాలు



అబ్దుల్లాపూర్‌లో రోడ్డుపై నిర్వహిస్తున్న వారసంత (ఫైల్)

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతి మంగళవారం రోడ్డుపైనే నిర్వహించే వారసంత సమస్యలకు నిలయంగా మారింది. సంతకు స్థలం లేక బస్టాండ్ ప్రాంతంలోని రోడ్డుపై నిర్వహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు రైతులు, వ్యాపారులు కూరగాయలు, బట్టలు విక్రయించేందుకు సంతకు వస్తుంటారు. వాహనాలు, బైక్‌ల ద్వారా ఇక్కడకు చేరుకుంటారు. వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో వారికి ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వారి అవస్థలు అన్నీఇన్నీ కావు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంతలో సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తైబజారు వేలం ద్వారా ఆదాయం పొందుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

సంతలో ఇక్కట్లు

సంతలో వస్తువులు కొనుగోలు చేసేందుకు జిల్లా నుంచి, మహారాష్ట్రలోని ప్రజలు వస్తుంటారు. కొనుగోలు చేసి వెళ్తుంటారు. ఇక్కడ తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్డు, మూత్రశాలలు లేక వ్యాపారులు, రైతులు, ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మహిళల పరిస్థితి వర్ణణాతీతం. మధ్యాహ్నం భోజనం చేసేందుకు సౌకర్యాలు లేక రైతులు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



రోడ్లపై వారసంత నిర్వహించడం ఇబ్బందిగా మారింది. వాహనాలు అదుపుతప్పి మీదకు వచ్చే ప్రమాదం ఉంది. వానలు కురిసే ఇక్కట్లు పడుతున్నాం. సంత నిర్వహణకు ప్రత్యేక స్థలంతోపాటు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. – ముత్తవ్వ, మహిళా రైతు, అబ్దుల్లాపూర్

మూత్రశాలలు లేవు



సంతకు వచ్చేవారికి మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. మహిళల పరిస్థితి వర్ణణాతీతం. సంతలో తాగునీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలి. – రాజు, రైతు,వట్టోలి

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

వ్యాపారులు సహకారం అందిస్తే వారసంతకు ప్రత్యేక స్థలం ఏర్పాటుకు కృషిచేస్తాం. ప్రజలు, వ్యాపారుల అభిప్రాయాలు సేకరించి ఈ విషయం చర్చించి నిర్ణయం తీసుకుంటాం. సంతలో అన్ని సౌకర్యాలు కల్పించేలా ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– సల్మాన్‌రాజ్, ఎంపీడీవో

అందరి కృషితోనే ఉత్తమ ఫలితాలు

కుంటాల: అందరి కృషితోనే పదిలో ఉత్తమ ఫలితాలు రావడం, నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో టెన్త్‌లో 10కి 10 జీపీఏ సాధించిన లహరీ, శిరీష, హర్షిత, ముదాసిర్, శ్రీఖర్‌ను నిర్మల్ రవి హైస్కూల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో వారిని సన్మానించి ఉత్తమ పురస్కారాలు అందజేశారు. మండలంలోని ఉర్దూ, తెలుగు మీడియం, కల్లూర్, కేజీబీవీ, లింబా(కే) ఉన్నత పాఠశాల, స్థానిక ఆదర్శ పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఎస్‌వో సవితరాణి, హెచ్‌ఎంలు సునీల్‌రెడ్డి, సతీశ్‌కుమార్, రాజేందర్ ప్రసాద్‌ను మంత్రి, కలెక్టర్ అభినందించారు. డీఈవో రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని, పురస్కారాలు అందుకున్న విద్యార్థులు, హెచ్‌ఎంలను మండల వాసులు అభినందించారు.



ఆదర్శ విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి

విద్యార్థులకు సన్మానం

నిర్మల్‌ఖిల్లా: ఇంటర్ ఫలితాల్లో ప్రతిభకనబర్చిన ఎస్సార్ జూనియర్ కాలేజ్ విద్యార్థులను మంత్రి ఐకేరెడ్డి తన కార్యాలయంలో సన్మానించారు. వారిని శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థాపించిన తొలి సంవత్సరంలోనే ఎస్సార్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. జోనల్ ఇన్‌చార్జి దేవదాస్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్‌లో గత 9 ఏళ్లుగా సొంత డబ్బులతో అంబలి పంపిణీ చేస్తున్న దాత పల్లికొండ జనార్దన్‌ను మై హార్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ప్రతీరోజు వెయ్యిమందికి అంబలి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గంగాధర్, భూమేశ్వర్, కిషన్, రవీందర్ గౌడ్, వెంకట్రాములు ఉన్నారు.

కొండగట్టుకు తరలిన స్వాములు

కుభీర్: మండల కేంద్రంతోపాటు పార్డి(కె), పార్డి(బి), పల్సి, నిగ్వా తదితర గ్రామాలకు చెందిన హనుమాన్ స్వాములు మాల విరమణకు కొండగట్టుకు తరలివెళ్లారు. శనివారం స్వాములు భిక్షాటన చేసుకుని కుభీర్ విఠలేశ్వర మందిరంలో ఇరుముడి కట్టుకుని సామూహికంగా వాహనాల్లో కొండగట్టుకు వెళ్లారు.

ముగిసిన ఉచిత శిక్షణ

భైంసాటౌన్: ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీఎస్ఆర్‌జేసీ, టీఎస్ఎంజేపీ, పాలిసెట్ అభ్యర్థులకు నెలరోజులుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. పట్టణంలోని డాక్టర్స్ అసోసియేషన్ భవనంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అధ్యక్షులు లక్ష్మణ్, ధర్మాజీ చందానే, రమణారావు, రామకృష్ణాగౌడ్‌లున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సిద్దేశ్వర ఆలయ చైర్మన్ గోంద్ర సాయన్న పటేల్ ఇటీవల మృతిచెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శించారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్ ఉన్నారు.

వీవోఏల దీక్షకు మద్దతు

ఖానాపూర్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వీవోఏలకు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్లను పోరాటాల ద్వారానే సాధించుకోవాలన్నారు. జేవింద్, లావణ్య, రవీందర్, గంగాధర్ ఉన్నారు.

రైల్వేలైన్ సాధన సమితి ఏర్పాటు

నిర్మల్: నిర్మల్ మీదుగా రైల్వేలైన్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో 'నిర్మల్ రైల్వేలైన్ సాధన సమితి'ని ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ నంగె శ్రీనివాస్ తెలిపారు. ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వేలైన్ నిర్మాణాన్ని ఏళ్లుగా పెండింగ్‌లో పెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెడుతున్నాయే తప్పా నిర్మల్ మీదుగా లైన్ వేయడాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బి.సాయికృష్ణ, ఎస్.కిశోర్, ఏ.వినయ్‌కుమార్, ఎన్.సాగర్, కె.మోహన్, ఏ.ప్రవీణ్, బి.దినేశ్, ఈ.శైలేందర్‌తో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.